క్లుప్తంగా

ఎంపీడీఓగా భాస్కరరావు బాధ్యతల స్వీకరణ



కొత్తపల్లి: మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా ఎంఎస్ భాస్కరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇక్కడ ఇంచార్జి ఎంపీడీఓగా పనిచేసిన నండూరి ప్రభాకర రామారావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఈఓపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న భాస్కరరావుకు ఉన్నతాధికారులు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కొత్తపల్లి: మద్యం మత్తులో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు గురువారం స్థానిక పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని అమరవిల్లి గ్రామానికి చెందిన పులి నాగేశ్వరరావు ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. కాగా మద్యం మత్తులో బుధవారం తన ఇంటి వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఇంచార్జి ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు



ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులతో కౌన్సిలర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు

సామర్లకోట: మున్సిపాలిటీ పరిధిలో ఉత్తమ ప్రతిభ చూపుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కెనరా బ్యాంకు ప్రోత్సాహకాలు అందజేస్తోంది. దీనిలో భాగంగా స్థానిక యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్‌లో రూ.20 వేలను విద్యార్థులకు అందజేశారు. నాగళ్ల కావ్యకు రూ.ఐదు వేలు, సీలి కస్తూరికి రూ.ఐదువేలు, గుండపు అలేఖ్యకు రూ.ఐదు వేలు, చెవిటి సింధూజకు రూ.2,500, పొట్నూరి లావణ్యకు రూ.2,500ను వార్డు కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ అందజేశారు. ఇటీవల ముంబైలో జాతీయ స్థాయి రంగోత్సవ చిత్రలేఖన పోటీలలో స్వర్ణ, కాంస్య, రజిత పతకాలు సాధించిన విద్యార్థులను కౌన్సిలర్, హెచ్ఎం సత్యనారాయణలు అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బ్రాహ్మణ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసిన దొరబాబు

సామర్లకోట: మండల పరిధి మాధవపట్నంలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు గురువారం శంకుస్థాపనలు చేశారు. రూ.15 లక్షలతో నిర్మించే బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్, రూ.ఐదు లక్షలతో ఎస్సీ పేటలో వాటర్ ట్యాంకు పనులు, రూ.5 లక్షలతో బొందిలిపేటలో పార్కు, జమునానగర్‌లో రూ.మూడు లక్షలతో శ్మశాన వాటిక రోడ్డు పనులకు దొరబాబు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ తోట సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యులు మేడిశెట్టి దుర్గాదేవి, గుత్తుల కృష్ణార్జునరావు, ఉపసర్పంచ్ అనసూరి రమణ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి బుజ్జి పాల్గొన్నారు

భగవద్గీత శ్లోకాల పోటీలు

పెద్దాపురం: ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా భగవద్గీత ప్రచార సమితి వ్యవస్థాపకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో గురువారం ఆనూరులో భగవద్గీత శ్లోకాల పోటీలు ఘనంగా నిర్వహించారు. దర్భా వెంకటేశ్వర శర్మ న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం మల్లికార్జున స్వామి గీతా పారాయణ నిర్వహించారు. ఆర్గనైజర్ సత్యకుమార్, కృష్ణ మనోహర్, వేద గీతామృత పాల్గొన్నారు.

విద్యతోనే గిరిజనాభివృద్ధి

కాకినాడ రూరల్: ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తిమ్మాపురం గ్రామం అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ వర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటరులో గురువారం గిరిజన వీరుల స్మారక సదస్సు నిర్వహించారు. ఆంధ్ర ఆదివాసి కళ్యాణ ఆశ్రమం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో భారత స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొన్న గిరిజన వీరులను స్మరించుకుంచుకున్నారు. ప్రిన్సిపాల్ కమలకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టీ కమిషన్ సభ్యుడు వదిత్య శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు థింసా నృత్యం చేశారు.



పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఆర్డీవో



గొల్లప్రోలు మండలం చేబ్రోలులో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఉపాధి కూలీలు



కొత్తపల్లిలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న నాయకులు, అధికారులు



పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



గొల్లప్రోలులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

త్రివర్ణ పతాకం రెపరెపలు



సామర్లకోట ఈటీసీలో జాతీయ జెండా ఎగురవేసిన ప్రిన్సిపాల్ వేణుగోపాల్



సామర్లకోట తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తహసీల్దార్



సామర్లకోట ఎంపీడీఓ కార్యాలయం వద్ద పతాక ఆవిష్కరణ



సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకం ఎగుర వేసిన కమిషనర్

- ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
  జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

పిఠాపురం : భారత గణతంత్ర దిన వేడుకలు గురువారం పిఠాపురం నియోజకవర్గంలో ఘనంగాజరిగాయి. అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయజెండాలను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా వార్డుల కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కో ఆప్షన్ సభ్యుడు గండేపల్లి బాబీ, కౌన్సిలర్లు తలిశెట్టి వెంకటేశ్వరరావు, బొజ్జా రామయ్య, ఖలీల్ షా తదితరులు పాల్గొన్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీఓ భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. తొలుత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ కారే సుధా, జెడ్పీటీసీ గుబ్బల తులసీ కుమార్, వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, ఎంపీటీసీ దాకే నాగమహేశ్వరి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అనాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు .పొన్నాడ శివారు కోనపాపపేటలో జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ బండి రాణి జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

సామర్లకోట: గణతంత్ర వేడుకలను గురువారం ప్రతీ ప్రాంతంలోను ఘనంగా నిర్వహించారు. విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపాల్, (డిప్యూటీ సీఈఓ) జె.వేణుగోపాల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ డి శ్రీలలిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రిపబ్లిక్‌డే ప్రాధాన్యతను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఈటీసీ ఫ్యాకల్టీలు, ఆపద మిత్రలు, ఆర్ఐ ఎం రాజేష్, ఏఎస్సై సింహాద్రి, వీఆర్వోలు ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంఈఓ వై.శివరామకృష్ణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్ జాతీయ జెండా ఎగుర వేయగా చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్లు ఊబా జాన్‌మోజెస్, గోకిన సునేత్రదేవి, కో ఆప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు కౌన్సిలర్లు పాల్గొన్నారు. పోలీసుస్టేషన్‌లో సీఐ కె.దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా ఎస్సై సునీత, ఏఎస్సైలు రత్నం, సింహాద్రి పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో స్టేషన్ మేనేజరు ఎం.రమేష్ , ఆర్పీఎఫ్ స్టేషన్ వద్ద ఎస్సై రామకృష్ణ, జీఆర్పీ స్టేషన్‌లో ఎస్సై లోవరాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ ఈ.లక్ష్మి, ఐసీడీఎస్ కార్యాలయాల వద్ద పద్మ, ఉష జాతీయ పతాకాలను ఎగుర వేశారు.

పెద్దాపురం: 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జే.సీతారామారావు పతాకావిష్కరణ చేశారు. స్థానిక కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి బెన్నెయ్యనాయుడు, డీఎస్పీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ అబ్దుల్ నబీ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జంపా సురేంద్ర పతాకాన్ని ఆవిష్కరించగా, మున్సిపల్ చైర్‌పర్సన్ బొద్దు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మి హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ హిమమహేశ్వరి పతాకావిష్కరణ చేయగా, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా హాజరయ్యారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ దైవకుమార్, ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ సురేష్, నవోదయ విద్యాలయలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి జాతీయ పతాకాలను ఎగురవేశారు. అలాగే స్థానిక శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో డైరెక్టర్ సీహెచ్.విజయ్‌ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జెండా ఎగురవేసిన ఉపాధి కూలీలు

పిఠాపురం: వారంతా ఉపాధి కూలీలు. దేశమంతా గణతంత్ర వేడుకలు జరుపుకుంటుంటే తాము భారతీయులమేనని, తమకు దేశ భక్తి ఉందని నిరూపించుకున్నారు. అధికార యంత్రాగంతో సమానంగా తాము పని చేసే చోటే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తమ దేశ భక్తిని చాటుకున్నారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులో గురువారం ఉపాధి పనులు చేస్తున్న కూలీలు జాతీయ జెండాను ఆవిష్కరించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

పార్టీ రహితంగా సంక్షేమం



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న దొరబాబు

పెద్దాపురం : పార్టీ రహితంగా సంక్షేమ పథకాల అమలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే సాధ్యపడుతుందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు అన్నారు. 'గడపగడపకు ప్రభుత్వంలో భాగంగా గురువారం జి.రాగంపేటలో ఏఎంసీ వైస్ చైర్మన్ బండారు వీరబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, ఎంపీటీసీ కాలి అనురాధ, మాజీ ఉప సర్పంచ్ కంటే కృష్ణార్జున, పార్టీ గ్రామ కన్వీనర్ కేతుడి రాజు, ఎలుబండి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, మండల యూత్ అధ్యక్షులు గోపు మురళి, గుడివాడ గ్రామ సర్పంచ్ కనపర్తి చీమదొర, పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబులతో కలసి సంక్షేమ పథకాల అమలుపై గడపగడపకు వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హౌసింగ్ చైర్మన్ దొరబాబు మాట్లాడుతూ పార్టీ రహితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో లక్కాకుల నానాజీ, సుందరెడ్డి రాజు, వైవీకే సాయి, సిరిపురపు వడ్డికాసులు, నాళం తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే పెండెం దొరబాబు



శ్రీపాద శ్రీవల్లభ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు దంపతులు

పిఠాపురం: స్థానిక శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే పెండెం దొరబాబు తెలిపారు. శ్రీపాద శ్రీవల్లభ స్వామి వారి 703వ ఆవిర్భావ ఉత్సవాల్లో గురువారం ఎమ్మెల్యే సతీసమేతంగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ రెడ్డెం జనార్ధనరావు, ఈఓ సౌజన్యలు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశ, విదేశాల నుంచి ఇక్కడకు భక్తులు తరలివస్తుంటారని, వారికి వసతి సౌకర్యాలు సక్రమంగా కల్పించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

తండ్రికి బాలుడి అప్పగింత



తప్పిపోయిన బాలుడ్ని తండ్రికి అప్పగించిన రైల్వే పోలీసులు

సామర్లకోట: తండ్రి మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలుడ్ని గురువారం రైల్వే పోలీసులు తండ్రికి అప్పగించారు. ఎలమంచలి మండలం, అచ్చుతాపురం గ్రామానికి చెందిన లెంక షణ్ముఖ సాయి (12) బుధవారం రైలు ఎక్కి కాకినాడ పోర్టుకు చేరుకున్నాడు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండటంతో ఒక వ్యక్తి గమనించి స్థానిక రైల్వే పోలీసులకు అప్పగించాడు. రైల్వే పోలీసులు ఎం.వెంకటేశ్వరరావు, జి.సుధీర్‌కుమార్, రాజమహేంద్రవరం చైల్డ్‌లైన్ సిబ్బంది బాలుడి తల్లిదండ్రులను గుర్తించి స్థానిక రైల్వే పోలీసు స్టేషన్‌లో బాలుడ్ని అప్పగించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



సీతారామాలయంలో విగ్రహావిష్కరణకు హాజరైన ఎమ్మెల్యే పెండెం దొరబాబు దంపతులు

ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన ఆలయాలతో పాటు నూతన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పెండెం దొరబాబు తెలిపారు. పిఠాపురం-గోర్స రోడ్డులోని మోహన్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన సీతారామాలయంలో గురువారం విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే నవ సమాజస్థాపన సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్సైగా గరగారావు



సామర్లకోట: స్థానిక ట్రాఫిక్ ఎస్సైగా గురువారం రాత్రి అడపా గరగారావు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ట్రాఫిక్ ఎస్సైగా పని చేసిన లోవరాజు పోర్టు పీఆర్వోగా బదిలీ అయ్యారు. సాయంత్రం పెద్దాపురం డీఎస్పీ, సీఐలను గరగారావు కలుసుకున్నారు. ఈ మేరకు స్టేషన్‌సెంటర్‌లో ఉన్న అవుట్ పోస్టులో బాధ్యతలు స్వీకరించారు.రించిన గరగారావు

పేదలకు వస్త్రదానం

సామర్లకోట: స్థానిక సంపెంగతోటలో గురువారం పేదలకు వస్త్రదానం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అద్దంకి రంజిత్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రదానం నిర్వహించారు. తొలుత విశ్రాంత ఎఎస్ఎం కేవీ వీరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.రామోహనరావు, విశ్రాంత రైల్వే ఉద్యోగులు జె.నాగ రాజు, నరసింగమూర్తి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ



సామర్లకోట పంచారామ క్షేత్రంలో పూజలు అందుకున్న సరస్వతిదేవి



పంచారామ క్షేత్రంలో సరస్వతిదేవికి పంచామృతాలలో అభిషేకాలు చేసిన విద్యార్థులు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రంలో సరస్వతిదేవి జన్మదిన వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. మాఘ శ్రీ పంచమి రోజున అమ్మవారి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి పూజల్లో పాల్గొన్న విద్యార్థులకు దాత, మాజీ ఎంపీపీ కొండపల్లి కృష్ణమూర్తి దంపతులు, ట్రస్టు బోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు, దవులూరి చారిటబుల్ ట్రస్టు అధినేత దవులూరి సుబ్బారావు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. నోరి కృష్ణారావు సరస్వతి హోమం , పూర్ణాహుతి ఏర్పాటు చేశారు. సరస్వతి పూజ వల్ల విద్యార్థులకు మంచి ఫలితాలు కలుగుతాయని ఆలయ పండితుడు వేమూరి సోమేశ్వర శర్మ అన్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, సరస్వతిదేవి ఫొటోలను మాజీ ఎంపీపీ కొండపల్లి కృష్ణమూర్తి కుటుంబసభ్యులు ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయ ఈఓ డి.నాగమల్లేశ్వర రావు, ట్రస్టుబోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు ఏర్పాట్లు చేశారు. ట్రస్టుబోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు, ట్రస్టు బోర్డు సభ్యులు నేతల వెంకటలక్ష్మి, నాతిపాముల సూరిబాబు, చందలాడ వెంకట్రావు, యండమూరి వెంకట సుబ్బారావు, చల్లా కుమారి, కర్రి వెంకటలక్ష్మి, బొందలపు కృష్ణవేణి, ముమ్మిడి బేబిరాణి, భక్త సంఘ నాయకుడు తలుపుల అంజనీకుమార్‌లు భక్తులకు సేవలందించారు. మున్సిపల్ కౌన్సిలర్ నేతల హరిబాబు తదితరులు పాల్గొన్నారు. యండమూరి వీరేంద్రనాథ్ విద్యా పీఠంలో సరస్వతిదేవికి విద్యార్థులచే పూజలు చేశారు.

సామూహిక అక్షరాభ్యాసాలు



కొత్తపల్లి వీవీఎస్ విద్యా సంస్థల్లో సామూహిక అక్షరాభ్యాసాలు



పాదగయ క్షేత్రంలో..

పిఠాపురం: వసంత పంచమిని పురస్కరించుకుని పిఠాపురం పాదగయ క్షేత్రంలో గురువారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాదగయ క్షేత్రంలో వేంచేసిన సరస్వతీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కొత్తపల్లి: స్థానిక వీవీఎస్ విద్యా సంస్థల్లో గురువారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలోని సరస్వతీదేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.


ఉత్సాహంగా రాష్ట్రస్థాయి నాటక పోటీలు

పెద్దాపురం: మండలంలోని చంద్రమాంపల్లిలో స్నేహా ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి నాటక కళాపరిషత్ పోటీలు మూడో రోజు గురువారం ఉత్సాహంగా జరిగాయి. సిరివెన్నెల సీతారామశాస్త్రి కళా ప్రాంగణంలో గోడే సత్యానందం కళా వేదికపై ప్రజా నాట్యమండలి కళాకారులు అభ్యుదయ గీతాలతో పోటీలను ప్రారంభించారు. స్నేహా ఆర్ట్స్ అధ్యక్షుడు గొందేశి రాజా అధ్యక్షతన జరిగిన సభలో దర్శకులు కేబీ ఆనంద్, ఒంగోలు పరిషత్ అధ్యక్షుడు భుజంగరావు, ప్రజా నాట్యమండలి నాయకుడు డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ నాటక రంగాన్ని బతికించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎన్నో కష్టాలోర్చి స్నేహా ఆర్ట్స్ పరిషత్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలుత సీతారామశాస్త్రి, సత్యానందం చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్నేహా ఆర్ట్స్ సభ్యులు యిందన బ్రహ్మానందం, దేవాడ పాపేశ్వరరావు, ఎం.సత్తిబాబు, మానేపల్లి రవీంద్ర, కేదారి నాగు, మాగాపు నాగేశ్వరరావు, వెన్నా పండు, సూకలమంతి నానాజీ పాల్గొన్నారు.


మనిషి మంచోడే..

నాటిక పోటీల్లో భాగంగా మొదటి ప్రదర్శనగా హైదరాబాద్ కళాంజలి వారితో జెట్టి హరిబాబు దర్శకత్వంలో 'మనిషి మంచోడే' నాటికను ప్రదర్శించారు. కష్టపడి సంపాదించిన ధనంతో కలకాలం సంతోషంగా ఉండవచ్చనే సందేశంతో కథ సాగింది. రెండో ప్రదర్శనగా కాకినాడ సాయి కీర్తి క్రియేషన్స్ వారితో మార్కొండ దుర్గాప్రసాద్ రచించిన సీహెచ్ విజయలక్ష్మిమహేష్ దర్శకత్వంలో 'దేవుడు కనిపించాడు' నాటికను ప్రదర్శించారు. మూడో ప్రదర్శనగా స్నేహా ఆర్ట్స్ కళా పరిషత్ ఆహ్వాన నాటికగా గోపరాజు విజయ్ రచించిన కేదారి నాగు దర్శకత్వంలో 'ఆ రోజు కోసం' నాటికను ప్రదర్శించారు. ఆర్థిక సంబంధాల కంటే మానవ సంబంధాలు గొప్పవని నిరూపిస్తూ కథ సాగింది.


ఉత్తమ సేవా పురస్కారాలు




కలెక్టర్ నుంచి పురస్కారం అందుకున్న సామర్లకోట తహసీల్దార్




ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సామర్లకోట ఈఓపీఆర్డీ హిమమహేశ్వరి



సామర్లకోట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు



సామర్లకోట వ్యవసాయశాఖ ఏఈఓ సతీష్



ఉత్తమ వీఎగా అవార్డు అందుకున్న వీకే రాయపురం వీఏఏ శ్రీలక్ష్మి

సామర్లకోట: మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు కాకినాడ పెరేడ్ గ్రౌండ్స్‌లో పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ మండల తహసీల్దార్‌గా ఎస్ఎల్‌వీ కుమారి, మండల పరిషత్తు ఉత్తమ విస్తరణాధికారిగా కె.హిమమహేశ్వరి, ఉత్తమ హెల్త్ అసిస్టెంట్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పిచ్చిక శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఉత్తమ ఏఈఓగా ఎంవీ సతీష్, వీకే రాయపురం వీఏఏ శ్రీలక్ష్మి ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. కలెక్టర్ కృతికా శుక్లా, జెసీ ఇలక్కియా, ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వారికి పురస్కారాలు అందజేశారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

పెద్దాపురం: గణతంత్ర దినోత్సవాల వేళ మండల, డివిజన్ స్థాయిలో పలువురు అధికారులు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. ఆర్డీఓ జే.సీతారామారావు, పెద్దాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.హిమమహేశ్వరి అవార్డులకు ఎంపికయ్యారు. కాకినాడ పేరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ కృత్తికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, జేసీ ఇలాక్కియా వారికి పురస్కారాలు అందజేశారు.



ఉత్తమ అధికారి అవార్డును అందుకుంటున్న ఆర్డీఓ జేఎస్ రామారావు